


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 26 జూలై 2025 పేజీలు 10


### గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గంను

# ఎంతో అభివృద్ధి చేశా

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గం ను ఎంతో అభివృద్ధి చేశానని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి కెపిహెచ్బి, ఫతేనగర్ డివిజన్ లలో పర్యటించారు. ముఖ్యంగా ప్రజలు ట్రాఫిక్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. కూకట్ పల్లి లో ఇప్పటికే గత పదేళ్ల కాలంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో ఫ్లై ఓవర్లు..అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణంలు చేపట్టామని అన్నారు. పెరుగుతున్న జనాభా నేపథ్యంలో కొత్త ఫ్లై ఓవర్లు అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణాలు చేయడానికి ... ఇందులో భాగంగా వసంత నగర్ కాలనీ నుంచి గోకుల్ ఫ్లాట్స్ మీదుగా హై టెన్షన్ రోడ్డులో రైలు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం...

మిగతా 2లో

### భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని,అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ ప్రజలకు సూచించారు.శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని విశ్వేశరయ్య కాలనీ, సాయి నగర్ కాలనీలలో ముంపుకు గురయ్యే లోతట్టు ప్రాంతల్లో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , పలు శాఖల సంబంధిత అధికారులతో కలసి ఎమ్మెల్యే గాంధీ పర్యటించారు. సహాయక చర్యల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా అన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వారు తెలియజేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షం వల్ల తడిసిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలను తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంట్లో ఉండే విద్యుత్ పరికరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వయోవృద్ధులు బయటకు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# జంట జలాశయాలను సందర్శించిన జలమండలి ఎండీ

- జిహెచ్ఎంసి , హైడ్రా అధికారులతో సమన్వయంతో పనిచేయాలి
- జంట జలాశయాల పరివాహక ప్రాంతాలలో గస్తీ పెంచాలి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హిమాయత్ సాగర్,ఉస్మాన్ సాగర్ జంటజలాశయాలకు ఎగువ ప్రాంతాల్లో వరుసగా కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు చేరడంతో.. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జలాశయాలను అధికారులతో కలిసి సందర్శించారు.మొదటగా హిమాయత్ సాగర్ జలాశయంను సందర్శించి.. వరద నీటి ఇన్ ఫ్లో వివరాలతోపాటు అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. జలాశయాల గేట్ల నిర్వహణలో రాజీ పడకూడదని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతినిత్యం సీసీ కెమెరాలతో పర్యవేక్షించాలని, జంట జలాశయాల పరివాహక ప్రాంతాలలో గస్తీ పెంచాలని అన్నారు. ఇప్పటికే జంట జలాశయాలకు వరద మొదలైనందున జలమండలి ఎండీ.. రెవెన్యూ, సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలని హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాల పరిపాలనా యంత్రాంగంతో పాటు.. జీహెచ్ ఎంసీ, హైడ్రా పోలీసు అధికారులతో సమన్వయంతో పనిచేయాలని జలమండలి అధికారులకు సూచించారు.అనంతరం నగరానికి మంచినీరు సరఫరా చేసే గండిపేట్ కాండూట్ కు అమర్చిన ప్రెసర్ ఫిల్టర్ ను పరిశీలించి పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం ఓ అండ్ ఎం డివిజన్-18 మణికొండ డివిజన్ ఆఫీస్ ను సందర్శించిన ఎండీ.. అధికారులతో నీటి సరఫరా వివరాలను ఆరాతీశారు.ఈ కార్యక్రమంలో సీజీఎం బ్రిజేష్, జీఎంలు శ్రీనివాస్ రెడ్డి, సంతోష్ లతో పాటు ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.



# అలయ్ బలయ్ - కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వర్గీకరణకు కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడిన నాయకుడు మందకృష్ణ మాదిగ చేసిన, చేస్తున్న సేవలు గుర్తించి భారత ప్రభుత్వం ఆయనకి పద్మశ్రీ అవార్డు అందించిన సందర్భంగా జులై 26, ఓల్డ్ బోయినపల్లి మల్లారెడ్డి గార్డెన్స్ నందు మాధవరం కాంతారావు మిత్ర మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సన్మానం (అలయ్-బలయ్) కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సభాస్థలాన్ని ఆయన పరిశీలించారు, అనంతరం కమిటీ సభ్యులతో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ అలయ్ భలయ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , ప్రత్యేక అతిథిగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులు సైతం హాజరవుతున్నారని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడే కార్యక్రమాలు అలయ్ బలయ్ లో ఉంటుందన్నారు. కులం, మతం, రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మాధవరం కాంతారావు విజ్ఞప్తి చేశారు .

# ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా ఉచిత కన్సల్టేషన్

## ఐవీఎఫ్ స్క్రీనింగ్‌పై ప్రత్యేక డిస్కౌంట్‌లను ప్రకటించిన, మెడికవర్ హాస్పిటల్స్,

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం సందర్భంగా, మెడికవర్ ఫెర్టిలిటీ, హైటెక్ సిటీ, హైదరాబాద్, సంతానలేమి గురించి అవగాహన పెంచడానికి, సంతాన సాఫల్య చికిత్సను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ వేడుకలలో భాగంగా, పరిమిత సమయం వరకు దంపతుల సంతాన సాఫల్య స్క్రీనింగ్ ప్యాకేజీపై రాయితీతో పాటు ఐవీఎఫ్ ప్రక్రియ ఐయూఐ ప్రక్రియపై ప్రత్యేక డిస్కౌంట్లను అందిస్తోంది.ప్రతి సంవత్సరం జూలై 25న ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవం జరుపుకుంటారు. ఇది 1978 లో ప్రపంచంలోనే మొట్టమొదటి ఐవీఎఫ్ బేబీ లూయిస్ బ్రౌన్ పుట్టిన తేదీని గుర్తు చేస్తుంది. ఇది పునరుత్పత్తి వైద్యంలో విప్లవాత్మక మైలురాయి . మెడికవర్ ఫెర్టిలిటీ నేడు ప్రాముఖ్యతను గుర్తించి ,ప్రపంచ స్థాయి సంతాన సాఫల్య సంరక్షణ ను అందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తోం ది.సంతానలేమి ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది దంపతులను ప్రభావితం చేస్తుంది. ఈ ప్రత్యేక రోజున,మేము కుటుంబం ప్రారంభించడానికి ప్రయత్నిస్తున్న వారికి మద్దతు మరియు పరిష్కారాలను అందించాలనుకుంటున్నాము. మా నిపుణులైన బృందం, అధునాతన సాంకేతికత, కరుణతో కూడిన సంరక్షణతో, మేము వారికి ప్రతి అడుగులోనూ మార్గనిర్దేశం చేయడానికి ఇక్కడ ఉన్నామని మెడికవర్ ఫెర్టిలిటీ, హైటెక్ సిటీలోని ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్. రాగసుధ వి అన్నారు. ప్రత్యేక ఆఫర్ ముఖ్యాంశాలు: దంపతుల సంతాన సాఫల్య స్క్రీనింగ్ ప్యాకేజీ(రూ. 8000 విలువైనది, కేవలం రూ. 900/- మాత్రమే) ఇందులో ఇవి ఉంటాయి,మా నిపుణులైన ఐవీఎఫ్ కన్సల్టెంట్‌తో ఉచిత దంపతుల కన్సల్టేషన్. అల్ట్రాసౌండ్ స్కాన్ సెమెన్ అనాలసిస్ (యాంటీ-ముల్లెరియన్ హార్మోన్) పరీక్ష ఈ పరిమిత సమయం ఆఫర్ జూలై 25 నుండి 31 వరకు హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలోని మెడికవర్ ఫెర్టిలిటీ క్లినిక్‌లో మాత్రమే చెల్లుబాటు అవుతుంది. అపాయింట్‌మెంట్‌లు మరింత సమాచారం కోసం, సంప్రదించండి:7669406742/040-68334455 మెడికవర్ ఫెర్టిలిటీ, హైటెక్ సిటీ, మియాపూర్, హైదరాబాద్.

# ఆకట్టుకున్న కూచిపూడి నృత్యాంజలి




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 25: అమృత ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా నృత్యాంజలి పేరిట నూట ఏభై పైగా నృత్య కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో మనోహరంగా నిర్వహించారు. నాట్య గురువు, సంస్థ అధ్యక్షురాలు డాక్టర్.సాయి గీత శిష్య బృందం సిద్దేంద్ర యోగి విరచిత భామకలాపం, కీర్తనలు కృష్ణ శబ్దం, దశావతారం, స్వాగతం కృష్ణా,జతి స్వరం,ఆనంద తండవం తదితర అంశాలపై కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్.సాయి గీత , సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శేషు కుమార్ మాట్లాడుతూ.. అమృత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నగరంలోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో తమ ప్రదర్శనలు ప్రదర్శిస్తామని తెలిపారు.




# చందానగర్ హుడా కాలనీ సాయిబాబా ఆలయంలో హుండీలు చోరీ

హఫీజ్ పేట్,మేజర్ న్యూస్ : సాయి బాబా ఆలయంలో హుండీ సొత్తు చోరీకి గురైన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబం ధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చందానగర్‌లోని హుడా కాలనీ ఫేజ్ 2లో ఉన్న సాయిబాబా ఆలయాన్ని జూలై 24వ తేదీన రాత్రి 10.30 గంటలకు యథావిధిగా మూసివే శారు. జూలై 25వ తేదీన తెల్లవారు జామున 4 గంటల సమయంలో ఆలయానికి చెందిన ఉత్తరం వైపు ఉన్న గ్రిల్ డోర్ పగలగొట్టి ఉండడాన్ని వాచ్‌మెన్ నాగేశ్వర్ రావు ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశాడు. దీంతో వారు వచ్చి చూడగా ఆలయంలో రెండు చోట్ల ఉన్న హుండీల్లో మొత్తం రూ.18వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. సెలవులో ఉన్న మరో వాచ్ మెన్ శ్రీను గది ఆలయ ప్రాంగణంలోనే ఉండగా అతని గది తాళం చెవి పగలగొట్టి ఉండడాన్ని గమనించారు. అతని గదిలోనూ సొత్తు చోరీకి గురైందని తెలిపారు. అతని గదిలో 20 గ్రాముల బరువు ఉన్న చెవి దుద్దులు, చెయిన్, కొంత నగదు చోరీ అయినట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశా

**మొదటి పేజి తరువాయి :**కూకట్ పల్లి హుడా ట్రక్ పార్క్ స్థలము క్రీడా ప్రాంగణంగా మార్చుటకు పరిశీలన అలాగే జేఎన్టీయూ సర్కిల్ అభివృద్ధికి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి స్కై వే ఏర్పాటు చేయడం కోసం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.. అదేవిధంగా మూసాపేట ఆంజనేయ నగర్ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కూకట్ పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఫ్లైఓవర్ బ్రిడ్జ్, అండర్ పాస్ నిర్మాణం కోసం చర్యలు చేపట్టే విధంగా నిర్ణయించారు. అనంతరం ఫతేనగర్ వెంకటేశ్వర నగర్ లో పాత నడక బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దానికి నూతనంగా నిర్మాణం చేసేటట్లు చూడాలని సూచించారు... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు. పండాల సతీష్ గౌడ్, ఎస్సీ చిన్నారెడ్డి, ఈఈ రమేష్, డిఇ శంకర్, ఏ ఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

## ఓల్డ్ సీటీ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక

చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ) లో రెండో విడత ప్రవేశాల కోసం, అడ్వాన్స్ టెక్నలజీ. సేంటర్ (ఏ.టి.సి) ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రేణుక తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారంనాడొక ప్రకటనను విడుదల చేశారరు. ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు ఐటిఐ, ఏటీసీలలో కొత్త అడ్వన్ కోర్సులు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఆ కోర్సుల వివరాలు ఇలా ఉన్నాయి. 1 మ్యానుఫ్యక్చరింగ్ ప్రాసెస్ సెంటర్ అండ్ ఆటోమెషిన్, 2 ఇండస్ట్రీయల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మాన్యు ఫక్చరింగ్, 3 బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరఫైనర్ (4) ఆర్టిసన్ మూజింగ్ అడ్వాన్స్ టూల్స్ 5. అడ్వాస్ సియన్సీ మెసినింగ్.ు టెక్నిషియన్ 6) మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ ట్రేడ్లు కోర్సులలో ప్రవేశం కోరుకు పదవ తరగతి ఉతీర్ణులైన వారు లేదా డిప్లొమ్మా. ఇంటర్ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు %ఫ్ట్రజూ:// 1.ు.1 ంవశ్రీఖఅస్త్రుఖు +తీశీజ ఱఅ% వెబ్ సైట్ లోకి వెళ్లి ఈ 22వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె సూచించారు. రిజిస్ట్రేషన్ కోరుకు ఎస్ఎస్సీ మోమె, బోనోఫైడ్, కుల సర్టిఫికేట్ తో పాటు ఈ మెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్ ఫోటోతో పాటు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని వెల్లడ్జించారు. ఇతర వివరాల కోసం 040-24461815 నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపల్ రేణుక కోరారు.

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



మియాపూర్,మేజర్ న్యూస్ : ఓ గుర్తు తెలియని వ్యక్తి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శేరిలింగంపల్లిలోని నల్లగండ్ల ఎక్స్ రోడ్డు వద్ద ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం జూలై 21వ తేదీన గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అతను చికిత్స పొందుతూ జూలై 25వ తేదీన మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుని వయస్సు సుమారుగా 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, ఎవరైనా గుర్తు పట్టదలిస్తే 9490617118, 8712663184 ఫోన్ నంబర్లలో తమను సంప్రదించాలని సూచించారు.

# మెడికల్ షాప్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లోని గుంటూరు ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన శ్రీ సాయి డ్రగ్ హౌస్ మెడికల్ షాప్ ని శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్ హౌస్ ఏర్పాటుచేసిన ఉప్పుల మత్స్యగిరి, మెర్రి మల్లేష్, మెండె కృష్ణ, మెండె మల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకట్ రెడ్డి, నరసింహ, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా వ్యాపారాలు చేసుకుంటున్నాం

- మాకు సహకరించండి
- ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకోండి
- సిఐ మహేష్‌కు చిరు వ్యాపారుల విజ్ఞప్తి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం రైతు బజార్ చిరు వ్యాపారస్తుల తోపుడు బండ్ల కార్మిక సంఘం ప్రతినిధులు సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య ఆధ్వర్యంలో వనస్థలిపురం సిఐ మహేష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. రైతు బజార్‌ముందు చిరు వ్యాపారం చేసుకునే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. రైతు బజార్ ఏర్పాటు కాకముందు నుంచి తాము అక్కడ వ్యాపారం చేసుకుంటున్నామని దాదాపు వందకు పైగా పేదలు తోపడు బండ్ల వ్యాపారం సాగిస్తున్నామని, అయితే కొందరు కావాలని ట్రాఫిక్ ఇబ్బందులు కలిగిస్తున్నారంటు పోలీసులకు తపుడుసమాచారం ఇస్తు తమ పొట్టకొట్టే ప్రయత్నంచేస్తున్నారని వాపోయారు. తామంతా సంఘం ఏర్పాటు చేసుకున్నామని ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారం చేసుకుంటామని, ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తాము కాక బయట నుంచే వచ్చే వారి వల్లనే ఇబ్బందులు అవుతున్నాయని వారు సిఐకి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సర్కిల్ అద్యక్షులు రామస్వామి, యూనియన్ ఉపాధ్యక్షులు వరలక్ష్మి, సహాయ కార్యదర్శి జయమ్మ, చిన్న ఝాన్సీ, నిర్మల, మంజు, భారతి, అర్జున్, రుషి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని శంకరాలయంలో కనకదుర్గమ్మకు 29న లక్షపుష్పార్చన, చండీ హెూమం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ భవాని శంకరాలయం మరియు పోచమ్మ ఆలయంలో జూలై 29, మంగళవారం నాడు శ్రీ కనకదుర్గాదేవికి భక్తిభావపూర్వకంగా లక్షపుష్పార్చన, చండీహెూమం, లలితసహస్రనామ పారాయణం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటలకు ప్రారంభమయ్యే చండీహెూమానికి ప్రఖ్యాత వేదపండితులు నేతృత్వం వహించనుండగా, వెంటనే లక్షలాది పుష్పాలతో లక్షపుష్పార్చన జరుగనుంది. అనంతరం లలితసహస్రనామ పారాయణం మరియు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు. ఈ పుణ్యకార్యక్రమాల్లో భక్తులు భాగస్వాములై దేవికృప పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. పూజా విరాళాల రూపంలో చండీహెూమానికి రూ 651, లక్షపుష్పార్చనకు రూ 651, రెండింటికీ కలిపి రూ 1516, అన్నదానానికి ప్రత్యేకంగా రూ 1516 విరాళంగా ఇవ్వవచ్చు. ధన, ధాన్య, వస్తు రూపంలో భక్తులు సహకరించాలని ఆలయ కమిటీ కోరింది. వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు: 94901 92333, 93988 96193 భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందవలసిందిగా పూజారులు సూచిస్తున్నారు.

## మూసినది పరీవాహక ప్రాంతాల్లో నవసిస్తున్న స్థానికులను అప్రమత్తం చేశాం-తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత ఐదు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాలవల్ల మూసినది తీరం ప్రాంతాల్లో నివసించేవారిని తమ సిబ్బంది అప్రమత్తంగా ఉండమని తగిన సూచనలు చేసినట్లు ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపారు. శుక్రవారం ఆమె మండల కార్యాలయంలో "మేజర్‌న్యూస్"కు మూసినదిలో వరద నీరు ప్రవాహంపై ప్రత్యేకంగా చేపడుతున్న చర్యల గురించి వివరించారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని మూసినది పరివాహక ప్రాంతాల్లో నివసించేవారిని అప్రమత్తంగా ఉండాలని సూచించడం, మూసినదిలో వరదనీరు భారీగా చేరితే,ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్‌ల గేట్లను ఎత్తివేస్తే,మూసినదిలో వరదనీరు ప్రవాహం పెరిగిపోతుందని,ప్రస్తుతం అంతటి పరిస్థితి నెలకొనలేదని ఆమె చెప్పారు. అయినప్పటికి, తమ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచామని, మూసినదిలో వరదనీరు ప్రవాహం గురించి, తమ సిబ్బంది ఇప్పటికే మూసి నది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని వారికి తగిన సమాచారం అందించామన్నారు. తమ సిబ్బందిసైతం 24 గంటలపాటు అప్రమత్తంగా ఉంటారని,ఆకస్మాత్తుగా గేట్లు ఎత్తితే,ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేందుకు తమ సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపారు.

## మలబార్ గోల్డ్, డైమండ్స్ 'బ్రైడల్ జ్యువెలరీ షో' సోమాజిగూడలో ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న జ్యువెలరీ రిటైల్ సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తమ ప్రత్యేక 'బ్రైడల్ జ్యువెలరీ షో' ను జులై 26 నుంచి ఆగష్టు 10, 2025 వరకు సోమాజిగూడలోని షోరూమ్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ షోకు ఎంపిక చేసిన షో ది వే థీమ్ ఇతివృత్తం ఇది వివిధ ప్రాంతీయ సంస్కృతులను ప్రతిబింబించేలా కళాత్మకంగా రూపొందించిన వధువుల ఆభరణాల ప్రదర్శనతో ఆకట్టుకుం టోంది. భారతదేశంలో వివాహం ఒక గొప్ప వేడుకగా సాగుతుందన్న భావనను కేంద్రంగా తీసుకుని, నూతన వధువుల కోసం ప్రత్యేక డిజైన్లతో మలబార్ తన సరికొత్త ఆభరణాల కలెక్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ శ్రేణిలో భారతీయ వారసత్వ ఆభరణాలు 'డివైన్', వజ్రాల బ్రాండ్ 'మైన్', అన్‌కట్ డైమండ్స్ బ్రాండ్ 'ఎరా' వంటి ప్రత్యేక కలెక్షన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.ఈ షో సందర్భంగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ న్యాయమైన ధరలతో పాటు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోందనీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## పార్క్‌లో మండప నిర్మాణాన్ని నిలుపుదల చేయండి

అధికారులకు శక్తినగర్ కాలనీ అధ్యక్షుడు అజయ్‌కుమార్ విజ్ఞప్తి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శక్తినగర్ కాలనీ పక్కనే ఉన్న ఇంజనీర్స్ కాలనీలో ఉన్న హుడా పార్క్‌లో వినాయక మండపం నిర్మాణానికి కాలనీ వాసులు ఏర్పాట్లు చేస్తున్నారని దీని ద్వారా శక్తినగర్ కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతాయని పార్క్‌లో మండప నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని శక్తినగర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అబ్బనగోని అజయ్ యాదవ్ అధికారులను కోరారు. ఈ మేరకు ఎల్బీనగర్ డిప్యూటీ కమీషనర్‌కు ఈ విషయాన్ని విన్నవించామని ఆయన తెలిపారు. ఇంజనీర్స్ కాలనీలోని పార్క్‌లో మండప నిర్మాణం మూలంగా పరిసర ప్రాంతాలలో ఉన్న ఇండ్ల వారికి గుడి నీడ పడుతుందని కాలనీ వాసులు మండప నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. దీంతో పాటు పరిసర ప్రాంత కాలనీల వాసులు పార్కులు లేక ఇబ్బంది పడుతున్నారని 10 వేల జనాభా కల్గిన ఈ ప్రాంతంలో మండప నిర్మాణాలు చేపడితే పార్క్ స్థలం లేకుండా అవుతుందని దయచేసి మండప నిర్మాణాన్ని నిలుపుదలచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

COURT NOTICE
IN THE COURT OF THE
HON'BLE XIX th JUNIOR CIVIL
JUDGE CITY CIVIL COURT:
AT HYDERABAD
O.S. NO 2960 OF 2025
BETWEEN:
1. Mrs.Nagamani Ayyagari & 2 others ...PLAINTIFFS
And
1. The Tahsildar, Amberpet Mandal, Amberpet, Hyderabad.
2. All Concerned ...Defendants
PUBLIC NOTICE
The plaintiffs had filed the above suit for declaration to declare as legal heirs of Late Sista. Suryanarayana murthy And Late Sista.Kamala (Both Father&Mother of Plaintiffs No.1to3) that is both mother and father. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 25/08/2025 at 10.30 A.M. Three fore, you may appear before the Hon'ble our either personally or through your authorized counsel or other wise the matter will be adjudicated in due process of law.
(BY ORDER OF THE COURT)
M.S. TEEGA.SATHYANARAYANA
Advocate
# 2-2-1125/110, New Nallakunta,
Hyderabad-36.
Call 8019110011



రహ్మత్‌నగర్.. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినమును పురస్కరించుకొని ఆ పార్టీ హెచ్‌ఎఫ్‌నగర్ బస్తీ అధ్యక్ష్యులు అబ్దుల్ ఘని ఆద్వర్యంలో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భారీ కేక్‌ను కట్ చేసి ఒక్కరిఒక్కరు తీనిపించుకుంటు బీఆర్ఎస్ పార్టీ జిందాబాద్, కేటీఆర్ న్యాయకత్వం వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ రహూఫ్ , అహ్మద్, మోహీజ్, మౌలాన, కరీం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III
JUNIOR CIVIL JUDGE: CITY
CIVIL COURT:
AT: HYDERABAD
O.S. No.2973 OF 2025
Between:
Smt.Kamal Jain & others ...Plaintiffs
AND
All Concerned & another ... Defendants
To,
ALL CONCERNED,
Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffS herein as the legal heirs of late. Sri. Dharam Chand Jain. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 25-08-2025 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.
//By Order of the Court//
M/s. S.K BANG & Co.,
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
Advocates
Unit No.C-405 & 406, 4th
Floor, Upasana, Ahuja Estate,
4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE X
JUNIOR CIVIL JUDGE, CITY CIVIL
COURT AT HYDERABAD
O.S.No. 2861OF 2025
BETWEEN:
1. Sri Varun Kumar Singh Thakur s/o late Manik Prabhu Singh aged about 33 years Occ: employee R/o 1-8-724/202 Vegetable Market, Nallakunta Musheerabad Hyderabad 500044. 2. Smt. Varsha Singh Thakur D/o late Manik Prabhu Singh w/o Takur Jagjeeth Singh aged 29 years Occ: employee R/o 1-8-724/202 Vegetable Market, Nallakunta Musheerabad Hyderabad 500044. ...Plaintiffs
A n d
1. All concerned.
2. The Tahsildar/Mandal Revenue Officer, Musheerabad Mandal, Hyderabad District.
To,
All concerned ...Defendants
Please take notice that the above plaintiffs ( son and daughter) herein has filed a suit for declaring the plaintiffs as legal heir of LATE Smt. Thakur Saraswathi Singh W/o LATE Manik Prabhu Singhinstituted against all concerned the court hereby summoned all concerned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 14thday of August, 2025 at 10:30 O' clock in the forenoon to answer the claim, and further your all are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence;
Take notice that in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.
///By order of the Hon'ble Court///
P N Praveen Kumar,B Mukesh Goud,M
Gopal, M Chandrashakeraiah
G Srinivas Yadav, Juslex Lawfirm,
Advocates Office at # H No.7-1-
277/336-70/C, Sanjeev Reddy Nagar
Colony, Hyderabad-500 038. TS.
Cell: 9848949008,

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి బోనాల ఉత్సవం





చందానగర్ మేజర్ న్యూస్ : ఆషాఢ మాస బోనాల పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణం భక్తిశ్రద్ధలతో మంగళధ్వనుల మధ్య కళకళలాడింది. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి బోనాల అర్పణతో కూడిన ఊరేగింపు ఘనంగా జరిగింది. బోనాల జాతరలో భాగంగా పలారం బండి, తొట్టెలు, ఘట్టాలతో కూడిన ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం రాష్ట్ర ప్రజల భౌతిక మరియు ఆధ్యాత్మిక సమతుల్యతకు చిహ్నం” అని పేర్కొన్నారు. ఈ ఊరేగింపులో పోతరాజులు ప్రదర్శించిన విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, అమ్మవారి పాటలతో పటాన్చెరు వీధులు సందడిగా మారాయి. ఈ సందర్భంగా శ్రీ మహంకాళి యూత్ ప్రెసిడెంట్ కొరివి సాయి చందు ముదిరాజ్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మధు, కె. సుజాత, ఆదిత్య, ఆశిష్ గౌడ్, నాగసాని నరేష్ ముదిరాజ్, కె. రాజు, వినోద్ కుమార్ ముదిరాజ్, చిట్ల. శివ కుమార్ ముదిరాజ్ (పి.ఆర్ %డ% మీడియా కన్సల్టెంట్), కుందన్, కార్తీక్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయంతో పాటు సామూహిక భక్తిస్థాయిని ప్రతిబింబించేలా ఈ బోనాల వేడుకలు ఎంతో విశేషంగా జరిగాయి.

# విజయ పాటలు మధురం. !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అవని ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు ఎస్.విజయ నిర్వహణలో గానసభ లో సినీ సంగీత విభావరి జరిగింది.రాజా రామన్న టాగూర్ సురేష్ బీ బీ కే మారుతీ రావు శోభన్ అంజలి క్రిష్ణ తదితరులు పాటలు పాడారు. ఎవరికోసం ఈ మందహాసం....జోలా రమ జోలా నీలాల కన్నులకు...పాటలను పాడారు.బాపిరాజు సుదర్శన్ పాటలు పాడారు.ఈ కళ తన నాన్న గారి నుండి వచ్చిందని విజయ తెలిపారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో భూక్య విజయ్ నాయక్‌కి పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి భూక్య విజయ్ నాయక్ ని డాక్టరేట్ వరించింది. పర్యావరణ అనుకూల మాత్రికలలో ఎంచుకున్న ఔషధాల ఎల్సి- ఎంఎస్ ,ఎంఎస్ పరిమాణీకరణ, లక్షణీకరణ, స్థిరత్వం కోసం పర్యావరణ అనుకూల విశ్లేషణ వ్యూహాలు, ఏక్యూబిడి అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న స్కూల్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ దుర్గాప్రసాద్ బేడా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ విజయ్ అధునాతన యూ ఎచ్పిఎల్సి,ఎమ్ ఎస్, ఎమ్ఎస్,ఎచ్పిఎల్సి పద్ధతులను ఉపయోగించి ఇక్సాజోమిబ్ సిట్రేట్, పనోబినోస్టాట్, ప్రసుగ్రెల్ వంటి క్లిష్టమైన ఔషధాల క్షీణత ఉత్పత్తుల (డీపీలు) వర్గీకరణపై దృష్టి సారించినట్టు తెలిపారు. ఆయన అధ్యయనంలో సిటాగ్లిప్టిన్, ఇర్బెసార్టన్ యొక్క ఏకకాల పరిమాణీకరణ కూడా ఉందన్నారు.ఎంఆర్ఎం (బహుళ ప్రతిచర్య పర్యవేక్షణ) విధానం, ప్రోటీన్ అవక్షేపణ వెలికితీత (పీపీఈ) పద్ధతులను ఉపయోగించి, డాక్టర్ విజయ్ పరిశోధన కేవలం 50’%శ్రీ% ప్లాస్మాతో నమూనాలను విజయవంతంగా ప్రాసెస్ చేసినట్టు తెలిపారు. ఫార్మకోకైనెటిక్ అధ్యయన భాగం సిటాగ్లిప్టిన్ (ఎస్టీజీ) ఇర్బెసార్టన్ (ఐఆర్బీ) యొక్క ప్లాస్మా గాఢత-సమయ ప్రొఫైల్ ను సమర్థవంతం గా విశ్లేషించిందన్నారు. పర్యావరణ స్పృహతో కూడిన విశ్లేషణాత్మక వ్యూహాల యొక్క వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను ఈ అధ్యయనం ప్రదర్శించినట్టు తెలియజేశారు.డాక్టర్ విజయ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీ.ఎస్.కుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.స్థిరమైన ఔషధ పరిశోధనకు డాక్టర్ భూక్య విజయ్ నాయక్ చేసిన అత్యుత్తమ కృషిని వారు ప్రశంసిస్తూ, హృదయపూర్వక అభినందనలు తెలియజేసినట్టు వివరించారు.

# వాడ వాడలా కేటీఆర్ బర్త్ డే జోష్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కేటీఆర్ గారి జన్మదిన సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో వివిధ రాంనగర్ డివిజన్ రాంనగర్ చౌరస్తాలో శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కి కట్ చేసి, అడిక్మెట్ డివిజన్ ఎస్వీఎస్ ప్రభుత్వ పాఠశాలలో సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అచ్యుత రెడ్డి మార్గం కేక్ కటింగ్, ముషీరాబాద్ డివిజన్ శివాలయం దగ్గర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ చారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, ముషీరాబాద్ డివిజన్ బాపూజీ నగర్ లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు టెంట్ హౌస్ శీను ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, గాంధీనగర్ డివిజన్ యూత్ లీడర్ సాయి చాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసి కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముషీరాబాద్ శాసనసభ్యులు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, ముషీరాబాద్ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శులు దామోదర్ రెడ్డి, ఆకుల అరుణ్ కుమార్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ముదిగొండ మురళి, అస్లాం, ఇంద్రసేనారెడ్డి, టీవీ రాజు, సిల్వర్ వెంకటేష్, లీలాదేవి, తులసి, గజ్జల సంపూర్ణ, మరియా, మంజుల, రమేష్, సునీల్, గోక నవీన్, శ్యాంసుందర్ చిట్టి, మాధవ్, ఖలీల్, రాజు, ఆకారం శ్రీనివాస్, ప్రేమ్, టింకు, సత్యనారాయణ బాబు, శంకర్ గౌడ్, ఆర్ శ్రీనివాస్, మేరీ, శుభ, కాడబోయిన బాబురావు, మునవర్ చాంద్, జావిద్ ఖాన్, వెంకటేష్, నాని, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత కొరియోగ్రఫీపై అవగాహన పెంపొందించుకోవాలి






రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 25: యువత కొరియోగ్రఫీపై అవగాహన పెంపొందించుకోవాలని గురువు వనశ్రీ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాష సంస్కృతి సౌజన్యంతో సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కొరియోగ్రఫీ, కొత్త ఆలోచనలపై వర్క్‌షాప్ ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనశ్రీ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. యువతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. మూడు రోజులపాటు జరిగే వర్క్ షాప్ ను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంస్థ అధ్యక్షురాలు కిరణ్మయి మాట్లాడుతూ.. కొరియోగ్రాఫ్ పై కొత్త ఆలోచనలు యువతకు తెలియజేయడం కోసమే మూడు రోజుల పాటు వర్క్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. వర్క్ షాప్ లో యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంచలనడాన్స్ ఆఫ్ స్కూల్ అధ్యక్షురాలు పద్మ కళ్యాణి, వసీం రాజా, ఇందిరా పరాసరం తదితరులు పాల్గొన్నారు.

# మాలల మహా ధర్నా..!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ది నేషనల్ అంబేద్కర్ సిన ఆధ్వర్యంలో ఇందిరాపార్కుర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.ఏ బీ సీ డీ వర్గీకరణ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు అన్యాయం చేశారని ధర్నాలో పాల్గొన్న నేతలు నిరసన వ్యక్తం చేశారు.చేవెళ్ల డిక్లేరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ ను 18 పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.ఎస్సీ ఉపవర్గీకరణ చట్టం 2025 ప్రకారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా చేయబడిన జీవో ఎం ఎస్ నెంబర్ 10 మరియు 99 సవరణ చేసి గ్రూప్ 3 లోని మాల మాల అనుబంద కులాల రోస్టర్ పాయింట్ ను 22 నుండి సీరియల్ ప్రకారం 16కు మార్చాలని కోరారు. మన్నే శ్రీధర్ తాలూకా రాజేష్ ఆధ్వర్యం లో ఈ మహా ధర్నా నిర్వహించారు.రాజు వస్తాడు నాగసైదులు అంజలి బల్కంపేట సత్తెన్న కళ్యాణ్ వినయ్ సంతోష్...పాల్గొన్నారు.

# రజనీ గంగాధర్‌కు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :. సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, బుర్రకథ కథకులు డాక్టర్ పూసల రజనీ గంగాధర్ సత్కార సభ, ఆర్థిక వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రషీద్ ఆధ్వర్యం లో ఈ సత్కార సభ జరిగింది.రాష్ట్ర సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ నందినిసిధారెడ్డి హాజరై నిర్వాహకులను అభినందించారు.ఈమెరకు సర్వజన సాహితీ సామాజిక సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావు కార్యక్రమ వివరాలను ఓ ప్రకటనలో తెలిపారు.

# సమస్యలు లేని డివిజన్‌గా వనస్థలిని తీర్చి దిద్దుతా



▶▶ అన్ని కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాం
▶▶ వరద నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాము
▶▶ వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తు డివిజన్‌లోని అన్ని కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సమస్యలు లేని డివిజన్‌గా వనస్థలిపురంను తీర్చి దిద్దుతానని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పార్టీ మారి ఒక సంవత్సరం అవుతుందని, అధికార పార్టీ అండదండలతో మూడు నెలల క్రితం వరకు 18 కోట్ల రూపాయల నిధులు డివిజన్‌కు మంజూరు చేయించుకొని అన్ని కాలనీలకు కావల్సిన మౌళిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఈ 3 నెలల్లో 8 కోట్ల రూపాయల పనులు ఇంకానడుస్తున్నాయన్నారు. కోటి 70 లక్షల పనులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. మరో 6 కోట్ల రూపాయల పనులకు ప్రపోజల్స్ పంపామని కార్పోరేటర్ వివరించారు. శుక్రవారం వనస్థలిపురంలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్యనగర్‌లో 3 రోడ్లు, ఒక డ్రైనేజీ, పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్ పనులు చేశామని, హెచ్‌ఎమ్‌డిఏ ద్వారా 3 కోట్ల 20 లక్షల రూపాయల నిధులు తెప్పించి బ్యాంబు ట్రీ పార్క్, షెడ్, జయశంకర్ పార్క్ అభివృద్ధి, పి. ఎస్. వెనుకల హుడా పార్క్, అభ్యుదయ నగర్ కాలనీల పార్కులను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. పార్టీ వాడలో డ్రైనేజీ, 2 కోట్ల 28 లక్షల తో కమ్యూనిటీ హాల్ అభివృద్ధి, వనస్థలిపురంలో బికెఎస్ గ్రౌండ్, జైహింద్ బాబు గల్లీ, బి టైప్ కాలనీలో రోడ్లు అభివృద్ధి చేశామని కార్పోరేటర్ వివరించారు. వనస్థలి హిల్స్, క్రాంతి హిల్స్ కాలనీలలో పనులు నడుస్తున్నాయని, శక్తినగర్, ఆల్ ఇండియా రేడియో కాలనీ, క్రిస్టియన్ కాలనీ, మల్లికార్జుననగర్, జహంగీర్‌నగర్ కాలనీలలో యుజిడి, సిసి రోడ్ల పనులు నడుస్తున్నాయని తెలిపారు. క్రిస్టియన్ కాలనీ, జనప్రియ కాలనీ, జహంగీర్‌నగర్, గుంటి జంగయ్యనగర్, నాగార్జున కాలనీలలో ని వరద నీటి సమస్యను శాశ్వత పరిష్కారం చేయగలిగామని అన్నారు. వనస్థలిపుంరలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి మధు యాష్కిగౌడ్ సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడతానన్నారు. కార్పోరేటర్‌గా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం లో భాగంగానే వనస్థలిని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ల సహకారంతో ఈ అభివృద్ధి చేయగలిగామని, రాబోయే కాలంలో కాలనీలలో ఏర్పడే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా ముందుకు సాగుతానని ఈ సందర్భంగా రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎఇ విఘ్నేశ్వరి, జలమండలి జెడిఓ క్రిష్ణారెడ్డి, కాలనీల నాయకులు హరీందర్‌రెడ్డి, సాయికిరణ్, నిరంజన్, రవి పాల్గొన్నారు.

# గ్రేవ్ యార్డుకు స్థలం కేటాయించండి

## బోరబండ కబ్రస్థాన్ కమిటీ విజ్ఞప్తి




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. కబ్రిస్థాన్ లేక 23 బస్తీల ముస్లీం కుటుంబాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దూరం చేయడానికి వెంటనే స్థలం కేటాయించాలని బోరబండ డివిజన్ కబ్రిస్థాన్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం వారు మస్జిద్‌ల వద్ద ' వీ వాంట్ గ్రేవ్ యార్డ్' అంటు ప్లే కార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం సైట్ 2 స్వారాజ్‌నగర్‌లో గల మహమ్మదీయ జామా మస్జిద్ వద్ద కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎవ్వరన్నా మరణిస్తే ఆ బాధ కన్న వారి అంతిమసంస్కారాలు చేయడానికి గత 15 సంవత్సరాల నుండి ముస్లీం కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గ్రహించి ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి విసిగి పోయాము. ఎన్నికల సమయంలో ప్రతీ పార్టీ నాయకులు హామీలు ఇచ్చి నెరవేర్చలేకపోతున్నారు. సర్వే నెంబర్ 127లో 2.16 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉండగా అందులో 1.4 ఎకరాల స్థలం సొసైటిది అంటున్నారు మిగిలిన 1.12 ఎకరాల స్థలం గ్రేవ్ యార్డుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 11 మస్జిద్ కమిటీ వారి సహాకరంతో మా ఈ సమస్యకు పరిష్కారాం లభించేంత వరకు పోరాటం చేయడం జరుగుతందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మజ్జీద్ ఇమాం మౌలానా మౌసిన్ ఆలం, పలు మజ్జీదుల కమిటీ సభ్యులు సయ్యద్ ముఖరం, మమమ్మద్ మోహిజ్, జాహంగీర్ ఖాన్, ఫయాజ్ ఖాన్, షేక్ షరీఫ్, వసీం జావిద్, యండి. యూసుఫ్, జావిద్, మునీర్, యాకుబ్, యండి.గౌస్, జావిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాలు పంపిణీ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్య చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న పలు వురు లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన ఎల్ ఓసీ పత్రాలు, చెక్కులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఇందులో మౌలాలి డివిజన్ కు చెందిన లబ్ధిదారులు రాజు కుమార్ కు రూ. 2,20,000, శివాన్షి శివ శంకర్ కు రూ. 60,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన సంతోష్ రూ. 2,00,000 మంజూరైనా యి. తమ వినతిని పరిశీలించి, వైద్య చికిత్స కోసం సహాయం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఏ మహేష్ గౌడ్, బీఆర్ఎస్ సీని యర్ నాయకులు మోనార్ భాగ్యనంద్ రా వు, అమీనుద్దీన్,



గౌలీకర్ దినేష్ కుమార్, బాలస్వామి, నవాబ్, దినేష్, రాజు,కాశీనాథ్ యాదవ్, జానకిరామ్, రామదాసు,చందు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డ్స్ ప్రదానం..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : నార్త్ ఢిల్లీ కల్చరల్ అకాడమీ నేషనల్ అవార్డ్స్ త్యాగరాయ గానసభలో ప్రధానం చేశారు.బింగి బాలారాజ్ గౌడ్ ఫౌండేషన్ ఈ వేడుకను సమన్వయము చేసింది.టీ. అమర్నాథ్ గౌడ్ బూర్గుల మధు సూధన్ జస్మాత్ బాయ్ పటేల్ బలరామ కృష్ణ సముద్రాల వేణుగోపాలా చారి మాజీ మంత్రి బింగి నరేందర్ గౌడ్ అతిధులుగా పాల్గొన్నారు.మాయూరి రాధ వేడుకను నిర్వహించారు.

# శివపురి కాలనీలో సీసీ రోడ్డును ప్రారంభించిన కార్పొరేటర్ దర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి శివపురి కాలనీలో రూ.60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును కాలనీ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలోని ఇంటర్నల్ రోడ్లను సుమారు రూ.62 లక్షలతో పూర్తి చేశామని తెలిపారు. అదేవిధంగా కాలనీ వాళ్ళ కోరిక మేరకు రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈ విజయ్ కుమార్ కి సూచించారు.ఆ రోడ్డును కూడా త్వరలో శాంక్షన్ చేయించి పూర్తి చేస్తామన్న హామీని ఇచ్చారు. మానుహెూల్స్ ప్లాస్టింగ్ మరియు సిల్ట్ లిఫ్టింగ్ సమస్యలను కాలనీవాసులు తెలియజేయగా, వాటర్ వర్క్స్ ఏఈ పవిత్ర సమక్షంలో వాటిని తక్షణమే చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. డామేజ్ అయిన ఎలక్ట్రికల్ పోల్స్ అవసరమైన చోట కొత్త పోల్స్ ఎస్టిమేట్ తయారు చేయాలని ఎలక్ట్రికల్ ఏ ఈ నవీద్ అలీ ని కోరినట్లు తెలిపారు. ఎస్టిమేట్ వచ్చిన వెంటనే వాటిని శాంక్షన్ చేసి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కాలనీలో మిగిలిన సమస్యలన్నింటినీ తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కృష్ణ రెడ్డి, నరసింహ గుప్తా, బుజ్జి, రాజేశ్ గౌడ్, నాయకులు శ్రీధర్ గౌడ్, సుదీర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నరేష్ తడితరులు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# న్యాయవాదుల కోసం ఉచిత వైద్య శిబిరం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: న్యాయవాదుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కోర్ట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో న్యాయవాదులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి రమణ గౌడ్ మాట్లాడుతూ ౧ "న్యాయవాదులు వారి వృత్తిలో నిత్యం ఒత్తిడికి లోనవుతూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. పలువురి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది," అని పేర్కొన్నారు.న్యాయవాదులు ఆరోగ్యంగా ఉంటేనే తమ కుటుంబ సభ్యులు, క్లయింట్లకు సరైన సేవలు అందించగలరని వారు పేర్కొన్నారు. శిబిరంలో అనేకమంది న్యాయవాదులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని, అవసరమైన మందులను ఉచితంగా పొందారు.వైద్య సిబ్బందికి, సహకరించిన సంస్థలకు బార్ అసోసియేషన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ తరహా ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, న్యాయవాదులు గంపా వెంకటేశం, హనీఫ్ ఖాన్, అమర్ గుప్త, చింతల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవానికి రండి

## కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి పటేల్‌గూడ వాసుల ఆహ్వానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 27వ తేదీన ఆదివారం సాహెబ్‌నగర్ పటేల్‌గూడ లోని శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు జరుగనున్నాయని ఉత్సవాలకు హాజరు కావాలని కాలనీ వాసులు బిఆర్‌ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు కాలనీ వాసులు ఆహ్వానం పత్రిక అందజేశారు.

# హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం : ప్రేమ కుమార్




కూకట్ పల్లి మేజర్ న్యూస్, హౌసింగ్ బోర్డ్ స్థలాలను ఇష్టారాజ్యంగా వేలం వేస్తామంటే ఊరుకోం అని కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ అన్నారు. కెపిహెచ్బి కాలనీ ఐదవ ఫేస్ జనసేన పార్టీ ఆఫీస్ వద్దా మీడియా సమావేశంలో ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతు పేద ప్రజల సౌలభ్యం తో దేవాలయాలకు, పాఠశాల కొరకు ,ఆట స్థలాల కొరకు , పది శాతం స్థలాన్ని కేటాయించారు. ప్రభుత్వం హౌసింగ్ బోర్డ్ ద్వారా ఎకరాలలో ల్యాండ్ పులింగ్ చేసి ఈడబ్ల్యూఎస్ ఎల్ఐసి ఎంఐజి హెచ్ఐజీలు వివిధ కేటగిరీల ఇల్లు కట్టించి ప్రజలకు అనుకూలమైన ధరలకు చేశారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డ్ అధికారులు స్థలాలను ప్రవేట్ వ్యక్తులకు వేలం ద్వారా కమర్షియల్ చేసి అమ్ముకొని డబ్బులు దండుకోవాలని చూస్తున్నారన్నారు. హౌసింగ్ బోర్డ్ లో మిగిలిన ఎకరాల స్థలాలను పాత పద్ధతిలో వివిధ కేటగిరీలలో అన్ని సౌకర్యములతో ఇల్లు కట్టించి అనుకూలమైన ధరలతో ప్రజలకు అలాట్మెంట్ చేయవలసిందిగా జనసేన తరపున హౌసింగ్ బోర్డ్ అధికారులను కోరారు. ఇప్పటివరకు వేలం ద్వారా వచ్చిన ధనమును కొంత శాతం హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధికి వాడాలన్నారు. ,ఏసియాలోనే అతిపెద్ద హౌసింగ్ బోర్డ్ లో పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి ఆటస్థలం లేదని అన్నారు. కైలాపూర్ గ్రౌండ్ ని పిల్లల ఆడుకోవడానికి అన్ని సౌకర్యాలతో కేటాయించాలని కోరారు. పేద ప్రజల శుభకార్యాలకై కేటాయించిన ఫంక్షన్ హాల్ ని కూడా వేలం వేయడానికి హౌసింగ్ బోర్డ్ అధికారుల ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. హౌసింగ్ బోర్డ్ భూముల వేలం వెంటనే ఆపకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్ ,వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ ,అంజి , సుంకర సాయి, బండిరెడ్డి క్రాంతి , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేసేటప్పుడు సమాచారం ఇవ్వాలి

**కార్పొరేటర్ రోజా దేవి రంగారావు**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో జిహెచ్ఎంసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఏర్పాటు చేయు స్థలం కార్పొరేటర్కు సమాచారం లేకుండా చూసి నిర్ణయం తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే చర్య అని స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఎమ్మెల్యే ప్రోద్భలంతో పదవిలో లేని వ్యక్తుల సూచనల మేరకు అధికారులు పనిచేయడం అనేది ప్రజాప్రతినిధుల హక్కులకు విరుద్ధం అని అన్నారు.ఇదే తీరుతో సాగితే ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది అని అన్నారు. 10 నెలల క్రితం మంజూరైన అనుపమ బ్యాక్ సైడ్ సిమెంట్ రోడ్ పనులను ఎమ్మెల్యే అడ్డుకోవడం వలన వర్షం పడ్డప్పుడు రెండు ఫీట్లు నీళ్లు నిలవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్ పనులను ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేయాలని కోరారు.అలాగే వడ్డేపల్లి




ఎన్క్లేవ్ దగ్గర నుండి మాధవరం నగర్ కాలనీకి కొత్తగా వేసిన కల్వర్టు, అ రోడ్ లో స్ట్రీట్ లైట్స్ అమర్చాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి జోనల్ కమిషనర్కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# విశ్వ కళల విరాట్ : డా. శాంతి కృష్ణ ఆచార్య!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వరంగల్ జిల్లాలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సం.లో శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి స్థాపించ బడింది ఆనాటి నుండి నేటి వరకు మనదేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్ లాంటి 54 దేశాలలో మన సంస్కృతీ, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శణలను ప్రపంచంలోనే అత్యధికముగా అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను (1,111 ) నిర్వహించి మన తెలుగు వారి నిండైన సంస్కృతినీ, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగావిస్తూ. మన తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నేడు "కాకతీయ కళావైభవం" పేర ప్రపంచవ్యాప్తంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి వారు రెట్టింపు ఉత్సాహంతో కళా సేవలు అందించాలని వారికి విశిష్ట పురస్కారాలను అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ మహోత్సవాలను హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఆగస్టు 31న నిర్వహిస్తున్నట్లు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారుకాగా ఈ మహోత్సవాల పోస్టర్లు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. బాలా చారి, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘ గౌరవఅధ్యక్షులు ఎ పద్మాచారి గారలచే శుక్రవారం రవీంద్రభారతిలో ఆవిష్కరించారుఈ సందర్భంగా సిరికొండ మధుసూధన చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతీక, ఆరాధ్య దైవం "బతుకమ్మ తల్లి" ఆవిర్భావ వాస్తవ చరిత్రను సేకరించి "బతుకమ్మ తల్లి గ్రంధాన్ని" రచించడంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల చారిత్రక ప్రదేశాలలో కళా మహోత్సవాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పక్షాన భారతీయ కళావైభవానికి ప్రపంచ స్థాయి గుర్తింపులతో మరింత శోభను చేకూర్చడంతోపాటు సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు మన రాష్ట్రంలోని, దేశంలోని తెలుగు వారితోపాటు ప్రపంచవ్యాప్తంగా 1 లక్షకు పైగా వివిధ రంగాల్లో విశిష్ట సేవా దృక్పధులను గుర్తించి ఆయా రంగాలలో వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించడం కోసం అంతర్జాతీయ వేదికలపై ఘనంగా సన్మాన సత్కారాలను అందిస్తూ... 2 లక్షలకు పైగా కళాకారులకు కళా రంగంలో మెలకువలను నేర్పి వారిని వేదికలపై కళా ప్రదర్శనలు ప్రదర్శించుటకు ప్రోత్సహించడం డా. శాంతి కృష్ణ ఆచార్య కే సాధ్యమైందని అన్నారు. తెలుగు తేజంతో విశ్వశాంతిని కాంక్షిస్తూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం గావిస్తూ... తెలుగు జానపద చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా ప్రపంచ ప్రఖ్యాత "గిన్నిస్ వరల్డ్ రికార్డు" ను బతుకమ్మ తల్లి మహా బృంద నృత్యం ద్వారా సాధించి తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించడం రాష్ట్రానికి ఎంతో గర్వంగా ఉందన్నారు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, రేపు హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో జరగబోయే కాకతీయ కళావైభవానికి కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ కళా రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 108 మంది తెలుగు కళాకారులకు గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించనున్నామని డా. శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.

ఆనంద్ బాగ్ ఏడిఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్వీ నాయకుడు నర్సింగ్ ను శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత తోట నాగేష్ పరామర్శిం చారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. -

**మల్కాజిగిరి, మేజర్ న్యూస్**



# సినారే జయంతి...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సిరికొండ మధుసూదనా చారి తెలంగాణ తొలి స్పీకర్ సినారే జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.త్యాగరాయ గానసభలో జరిగిన ఈ కార్యక్రమంలో కళా ఎస్ జనార్ధన మూర్తి గానసభ అధ్యక్షుడు సాహితీవేత్త జయరాములు ఓంకార్ రాజు ల క్ష్మీ నారాయణ పాల్గొన్నారు.సినారే పాటలను వాటి విశిష్టతను సిరికొండ పేర్కొన్నారు.

# సినారే సినిగీతాల విభావరి



శ్రీ రాజ రాజేశ్వరి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినారే 95 వ జయంతిని పురస్కరించుకుని సినీ సంగీత విభావరి నిర్వహించారు.నన్ను దోచుకుందువటే..వన్నెల దొరసాని – శీర్షికన ఈ పాటల విభావరి జరిగింది.సంస్థ అధినేత టీ. గోవింద రావు ఆధ్వర్యంలో జరిగింది.వాణి వర్ధిని సుబ్రహ్మణ్యం రవి మన్యు పద్మారాణి గాయత్రి సరోజ దయాకర్ తదితరులు పాటలు పాడారు.శైలజా శ్రీనివాస్ ఈ వేడుకను త్యాగరాయ గానసభలో నిర్వహించారు: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :లయన్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ గవర్నర్ డా. జీ.మహేందర్ కుమార్ రెడ్డిని దీపా రెడ్డి లనుఆత్మీయంగా ఆమెరికా లో తన పదవి ప్రమాణ స్వీకారం చేసి వీరు నగరానికి వచ్చారు.లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ ప్రెసిడెంట్ డా. ఈ ఎస్ సూర్య నారాయణ మాస్టర్ ఈ సత్కారం చేశారు.నైనాదేవి మహేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈమేరకు సూర్య నారాయణ మాస్టర్ ఓ ప్రకటనలో తెలిపారు

# కార్పొరేటర్ పర్యటన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలలో జీహెచ్ఎంసీ జలమండలి అధికారులతో కలిసి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పర్యటించి, ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.అరుంధతి నగర్, అశోక్ నగర్, జవహర్ స్కూల్ పలు చోట్ల పర్యటించారు.

## ఎమ్మెల్యే గాంధీని కలిసిన సాయినగర్ డబుల్ బెడ్ రూమ్ అసోసియేషన్ సభ్యులు



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డును వేయాలని, మంచి నీటి బోరు ఒకటి వేయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ, ట్రెజరర్ నర్సింహ రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య, మహేందర్, సాయిరాం, సూర్య, మెంబర్స్ , శ్రీను,అర్జున్, దుర్గయ్యా, నికరణ, శంకర్, సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్, జైపాల్, సునీల్, రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్, సాయి, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి : బిఆర్ఎస్ నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. శుక్రవారం 125 గాజులరామారం డివిజన్ లోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సహకారంతో మంజూరైన ఆర్థిక సహాయాన్ని చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, నదీమ్ రాయ్, యేసు, కుంట వేణు, చిన్నా, నవీన్, శివ నాయక్, ప్రసాద్, బి.రాధా భాయ్, డి.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న సినారె మానవతా కవితా గానం



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 25 : జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి. నారాయణరెడ్డి మానవతా కవితా గానం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో గాయకుడు దేవత సుధాకర్ మహాకవి సినారె మానవత్వం వెల్లివిరిసేలా రచించిన పలు పద్యాలు, గజల్స్ , ద్విపదులు, ప్రపంచపదులు, లలిత, జానపద, సినీ, దేశభక్తి గీతాలను హృద్యంగా ఆలపించారు. కవితాగాన లహరికి గురు ప్రసాద్, సతీష్, జయ కుమారాచార్య, లింగా శ్రీనివాస్ అత్యద్భుతంగా వాద్య సహకారాన్ని అందించారు. తొలుత సినారె చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ఎన్నో ప్రక్రియల్లో రచనలు చేసినా సినారెలోని అంతర్లీన లయ మానవత్వమేనని చెప్పారు. సినారె రాసిన ఎన్నో సినీ గీతాలలో మానవతా సందేశమే ప్రధాన భూమికగా సాగి ఆకట్టుకుందని తెలిపారు. భిన్న ప్రక్రియలలో మానవతా అంశాలను ఎంపిక చేసుకుని ఆకట్టుకునేలా గానం చేసిన సుధాకర్ ను ఆయన అభినందించారు. సిరిసిల్లకు చెందిన సుధాకర్ అదే ప్రాంతం నుండి విశ్వ మహాకవిగా ఎదిగిన సినారెకు స్వర నీరాజనాన్ని శిష్య భక్తితో అర్పించడం ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుందని చెప్పారు. సినారె కుమార్తెలు గంగ, సరస్వతి, ప్రభాకర్ రెడ్డి, సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్యతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. దక్షిణామూర్తి కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## హరిహరపురం కాలనీ వెనుక అటవీ ప్రాంతంలో వరద కాలువ పూడ్చిన గుర్తు తెలియని వ్యక్తులు

- వరద నీరు కాలనీలోకి వస్తుందన్న ఆంధోళనలో కాలనీ వాసులు
- కాలువ ప్రాంతాన్ని పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సహకారంతో సమస్యను పరిష్కరిస్తానన్న అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని హరిహరపురం కాలనీ వెనుక ఉన్న అటవీ ప్రాంతపు గుండా వెలుతున్న వరద నీటి కాలువను కొందరు వ్యక్తులు పూడ్చివేశారు. ఈ విషయాన్ని కాలనీ వాసులు బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇట్టి వరద కాలువను పూడ్చివేయడంతో పైన నుండి వచ్చే వరద ముందుకు ప్రవహించే అవకాశం లేక హరిహరపురం కాలనీ లోకి వరద నీరు వచ్చే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆంధోళన వ్యక్తం చేశారు. గతంలో వచ్చిన భారీ వర్షాల మూలంగా కాలనీలో బోట్ల ద్వారా తిరిగిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వరద కాలువను పునరుద్దరించే విధంగా చర్యలు తీసుకుంటానని, అదే విధంగా సాగర్ కాంప్లెక్స్ కల్వర్ట్ దగ్గర నెలకొన్న డ్రైనేజీ సమస్యను కూడాఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అరవింద్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు విష్ణునారాయణ్‌రెడ్డి, సెక్రటరీ సందీప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, స్వతంత్రరెడ్డి, కాలనీ మాజీ సెక్రటరీ జనార్దన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం



దుండిగల్ మేజర్ న్యూస్ : భోజన ప్రియులుకు నోరూరించే వంటకాల రుచులను ఆతిథ్యం అందించేందుకు కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభమైంది. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోనీ బాచుపల్లి మియాపూర్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్మని తెలుగు కిచెన్ రెస్టారెంట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని అందించి ప్రజల నుండి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పల్పనూరి విష్ణు వర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కోల్తూర్ మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ధర్మా రెడ్డి, కొసరు రవి, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టు నుండి డైరెక్టర్ పదవి కోసం కరికే మల్లేశం విస్తృత ప్రచారం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాంపల్లి కోర్టు నుండి త్వరలో జరగనున్న న్యాయవాదుల సహకార సంఘం డైరెక్టర్ ఎన్నికల పోరులో కరికే మల్లేశం తన ప్రచారాన్ని వేగవంతం చేశారు. శుక్రవారం ఉదయం నాంపల్లి కోర్టు ఆవరణలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన మల్లేశం న్యాయవాదులతో కలిసి వారి మద్దతును కోరారు. న్యాయవాద వృత్తిలో తన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, డైరెక్టర్ పదవికి తాను అర్హుడినని మల్లేశం వివరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సానుకూలంగా స్పందించగా, "ఈసారి ఎలాగైనా మిమ్మల్ని గెలిపిస్తాం" అంటూ మల్లేశం కు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సహచర న్యాయవాదులు చింతల కృష్ణ, నవీన్ కుమార్, మహేందర్, రాజశేఖర్ గౌడ్, రాంప్రసాద్, వేణుగోపాల్ గౌడ్, వెంకటేష్, రవీందర్ రెడ్డి మరియు మనోరంజన్ సహా అనేక మంది న్యాయవాదులు పాల్గొని మల్లేశం కు మద్దతుగా నిలిచారు.

## పోలీస్ అధికారులను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



సీతాఫలమండి మేజర్ న్యూస్: అమ్మవారి బోనాలు ప్రశాంతంగా ముగిసిన సందర్భంగా ఈస్ట్ జోన్ ఏసీపి శశాంక్ రెడ్డి, చిలకలగుడా సీ.ఐ. అనుదీప్‌ను ఘనంగా సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు కంది నారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, వెంకట్, డైమండ్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేష్, టి.వి.శ్రీను, రాజేష్, రవి, మండి శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ విద్యార్థులకు వెయ్యి సైకిళ్ల పంపిణీ



చందానగర్ మేజర్ న్యూస్ : దేశంలోని ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో ఒకటైన ఎస్ఈఐఎల్ సంస్థ తమ సామాజిక బాధ్యత కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాపట్ల జిల్లా అద్దంకిలోని పాఠశాల విద్యార్థులకు వెయ్యి సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేసింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చదువుకోడానికి సులభతరం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు సంస్థ పేర్కొంది. ఈ సందర్భంగా మక్కెనవారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వయంగా విద్యార్థులకు సైకిళ్లు అందించారు. అదే విధంగా మేదరమెట్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు కూడా నాలుగు వందల యాభై రెండు సైకిళ్లు ప్రత్యేకంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ "చదువుకోవడానికి మార్గం లేక అగతికీ గురయ్యే విద్యార్థుల కోసం ఈ సైకిళ్లు ఎంతో ఉపయోగపడతాయి. ప్రతి బిడ్డ కూడా పాఠశాలకి వెళ్ళగలగాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం. పేద విద్యార్థులకు దారితీసే ఈ దార్శనికతలో భాగంగా మరిన్ని సైకిళ్లు పంపిణీ చేయాలని మేము కృషి చేస్తాం." సంస్థ ప్రధాన అధికారి జనమేజయ మహాపాత్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ "విద్య అనేది జీవితాన్ని మారుస్తుంది. ఈ సైకిళ్లు కేవలం ప్రయాణానికి కాదు, వారి భవిష్యత్తుకు బలమైన అడుగులు. పల్లె పిల్లలకు చదువుకు నడక దూరంగా కాకుండా చేయడమే మా సంకల్పం." ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల ఒదరూ వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద కుటుంబాల పిల్లలే. వారిలో చాలామంది మొదటి తరం పాఠశాల విద్యార్థులుగా ఎదుగుతున్నారు. విద్య, ఆరోగ్యం, శుద్ధ వాతావరణం, నైపుణ్యాభివృద్ధి, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై సంస్థ చేపడుతున్న కార్యక్రమాల వల్ల గత పదేళ్లలో దాదాపు పది లక్షల మంది ప్రజల జీవితాల్లో మార్పు వచ్చింది.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలివెళ్తాం

### పీసీసీ ఉపాధ్యక్షురాలు,లీగల్ సెల్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:ఆగస్టు 2న ఢిల్లీలో జరగనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో న్యాయవాదులతో తరలివెళ్తామని పీసీసీ ఉపాధ్యక్షురాలు,లీగల్ సెల్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ వెల్లడించారు.ఢిల్లీ సదస్సు ఏర్పాట్లపై పీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితోనే పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని,బీసీ,ఎస్సీ,ఎస్టీలు,ఆదివాసీలు, మహిళల హక్కుల కోసం గళమెత్తారని గుర్తుచేశారు.రాహుల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టిందని,కుల గణన నిర్వహించి బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపిందని ఆమె వివరించారు. ఆగస్టు 2న రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో న్యాయ నిపుణులతో చర్చించిన అంశాలను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని,అట్టడుగు వర్గాలు,మహిళల హక్కులపై ప్రత్యేకంగా మాట్లాడతామని కోట నీలిమ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏను సందర్శించిన జైపూర్ డెవలప్‌మెంట్ అథారిటీ బృందం

### హెచ్ఎండిఏలో జరుగుతున్న అభివృద్ధి పనులను జెడీఏకు వివరించిన ఎంసీ సర్ఫరాజ్ అహ్మద్, ఐఏఎస్

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జైపూర్ డెవలప్మెంట్ అథారిటీ బృందం జులై 25న అమీర్పేటలోని ప్రధాన కార్యాలయం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ సందర్శించడానికి కమిషనర్ శ్రీమతి ఆనంది ఐఏఎస్ నేతృత్వంలో హెచ్ఎండిఏను సందర్శించారు. ఈ బృందంలో ప్లానింగ్ డైరెక్టర్ ప్రీతి గుప్తా , అదనపు చీఫ్ టౌన్ ప్లానర్ అంకుర్ దదిచ్ , మరియు అసిస్టెంట్ టౌన్ ప్లానర్ రిషికేష్ కో ల్టే , ఈ బృందానికి హెచ్ఎండిఏ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జెడిఏ బృందం హెచ్ఎండిఏలో జరుగుతున్న అభివృద్ధి పద్ధతులను అధ్యయనం చేయడానికి హెచ్ఎండీఏ ను సందర్శించారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఏ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఐఏఎస్ మాట్లాడుతూ... ప్రస్తుత మాస్టర్ ప్లాన్ మరియు రోడ్లు డెవలప్మెంట్ ప్లాన్లు, హెచ్ఎంఆర్ సమగ్ర మాస్టర్ ప్లాన్ 2050 వంటి కీలక ప్రణాళిక కార్యక్రమాలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు .అంతేకాకుండా మూడు ప్రధాన చొరవలను అనుసంధానిస్తుంది-సమగ్ర మొబిలిటీ ప్లాన్, ఆర్థిక అభివృద్ధి ప్లాన్ మరియు బ్లూ-గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లాన్, మొత్తం మెట్రోపాలిటన్ ప్రాంతానికి జిఐఎస్ -ఆధారిత బేస్ మ్యాప్ మద్దతు ఇస్తుంది. అదనంగా, హెచ్ఎండిఏ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ కోసం త్రీ డీ డిజిటల్ ట్విన్‌ను అభివృద్ధి



చేస్తోందని , కొత్త సమగ్ర భవన నిబంధనలను రూపొందిస్తోందని ఆయన చెప్పారు. హెచ్ఎండిఏ యొక్క దార్శనిక విధానం , సాంకేతిక చొరవలను జైపూర్ డెవలప్మెంట్ అథారిటీ ప్రతినిధి బృందం ప్రశంసించింది , వివరణాత్మక అంతర్దృష్టులకు వారి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సమావేశంలో హెచ్ఎండిఏ సభ్యుడు ప్లానింగ్ సభ్యుడు ఎస్ దేవేందర్ రెడ్డి, ప్లానింగ్ డైరెక్టర్లు కె .విద్యాధర్ ఏం.రాజేంద్ర ప్రసాద నాయక్, అనేక మంది టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులను అతిక్రమించి ఇష్టానుసారంగా నిర్మాణం



సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి పరిధిలోని పిస్కోల్కర్ కాలనీలో ఇష్టానుసారంగా ప్రభుత్వ అనుమతులను పక్కన పెట్టి స్థానిక చోటా మోటా నాయకుల అండతో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతులు లేని ఈ నిర్మాణంపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# ప్రభుత్వం భూముల్లో అక్రమ అనుమతులు రద్దు చేయండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం భూముల్లో అక్రమ అనుమతులు రద్దు చేయాలని, ఆ స్థలాలను ప్రజా అవసరాల కోసం వినియోగించాలని ఆకుల సతీష్ అధికారులను కోరారు. శుక్రవారం నిజాంపేట్ గ్రామంలో సర్వేనెంబర్ 274 నందు అలాగే 233/15 ప్రభుత్వ భూముల్లో 2 విల్లాస్ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆకుల సతీష్ అడిషనల్ కమిషనర్ ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బాచుపల్లి సర్వేనెంబర్ 495లో సామాజిక భవనం 15 గుంటలలో బిల్డింగ్ కాంపౌండ్ వాల్ తో ఉండగా దాన్ని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకున్నారని తక్షణమే చర్యలు తీసుకొని ప్రజా అవసరాలకి ప్రభుత్వ భూమి బిల్డింగును వినియోగించాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఢిల్లీ ఓబిసి మహా సమ్మేళనంలో హిమాయత్ నగర్ కార్పొరేటర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఢిల్లీలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ఓబిసి భాగీ దారి న్యాయ సమ్మేళనంలో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొన్నారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నేతలతో కలిసి ఆమె సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓ బి సి లకు 42% రిజర్వేషన్లు కల్పించిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా, దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల కోసం చేస్తున్న పోరాటం, బిజెపికి కనువిప్పు కలిగించాలని కోరారు. బిజెపి బీసీల వ్యతిరేకిగా తన నైజాన్ని నిరూపించుకుంటుందని తెలిపారు. బీసీ బిల్లును బిజెపి పార్లమెంటులో ఆమోదించకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు.



## నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి బృందం






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిక్షణ కమిషన్ ప్రతినిధి బృందం సందర్శించింది. కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కమీషన్ నిలోఫర్ ఆసుపత్రిని సందర్శించారు. కమీషన్ సభ్యుల బృందం ప్రతినిధులు కంచెర్ల వందన గౌడ్,ఎం. చందన, బండి అపర్ణ, జి. సరిత,ప్రేమలత అగర్వాల్, బి. వచన్‌కుమార్, షబానా హుస్సేన్,పి. చందనేశ్వరి,,కన్సలెంట్ కరెన్ మధురవాణిల బృందం నిలోఫర్ ఆసుప6తి మెడికల్ సూపరింటెండెంట్ ప్రొ. డా. జి. విజయ్‌కుమార్, సి.ఆర్.ఆర్.ఎం.ఓ. డా. సి.హెచ్. నాగజ్యోతి,ప్రొ. డా. ఆర్. వినోద్‌కుమార్,డా. నరేంద్ర నాయక్‌లు కమీషన్ బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ కమీషన్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా డి.ఈ.ఐ.సి,ఎన్.ఆర్.సి. వార్డులను,శిశు విహార్ వార్డు, ఆసుపత్రి మదర్ డోనర్ మిల్క్ బ్యాంక్ వంటి వివిధ విభాగాలను సందర్శించారు. ఈ సందర ర్భంగా ప్రతినిధి బృందం ఆసుపత్రిలోనున్న సౌకర్యాలను చూసి,బృందం ఎంతో ఆశ్చర్యపోయి, వైద్య సిబ్బంది కృషిన,నియనాటాలజీ విభాగం హెచ్.ఓ.డి. ప్రొ. డా. ఎల్. స్వప్ననుకూడ ప్రత్యేకంగా కమీషన్ బృందం ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఆన్‌లైన్‌చికిత్స ,సంపదింపులకోసం జూమ్‌ద్వారా అనుసంధానించడబడిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌నుకూడా వారు సందర్శించారు. ఈసందర్భంగా కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి ఆసుపత్రి చొరవలను ప్రశంసించి, తమ పూర్తి మద్ధతును ప్రకటించారు. ఆసుపత్రి అభ్యున్నతి ఏలాంటి సహకారం కావాలన్న కమీషన్ బృందం పూర్తి సహకారం ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. విజయ్‌కుమార్‌కు తగిన హామీ ఇచ్చారు. ఈ కమీషన్ సుమారు నాలుగు గంటలవరకు ఆసుపత్రిలోనే గడిపి,ఆసుపత్రిలో చిన్నారులకు వైద్యసిబ్బంది అందిస్తున్న వైద్య సేవలను నేరుగా వార్డుల్లోకివెళ్ళి చిన్నారుల తల్లిదండ్రులనుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## గచ్చిబౌలి మంజీర డైమండ్ హైట్స్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గోపనపల్లి మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా మంజీర డైమండ్ హైట్స్ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ను అపార్ట్మెంట్ వాసులు కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు . దీంతో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. మంజీర డైమండ్ హైట్స్ అపార్ట్మెంట్ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు ,మరియు ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు.పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హైట్స్ కాలనీ వాసులు పి ఆర్ రావు ,అతుల్,సత్యనారాయణ,రెడ్డి,ఫణి, వెంకటేష్, అర్జున్, వరుణ్,సత్యనారాయణ, ప్రవీణ్, సుందర చారి ,సీనియర్ నాయకులు శేఖర్ సుమన్, తిరుపతి,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసం సమైక్యత గొంతు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీసీ బిల్లుకు అన్ని పార్టీలు సహకరించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ విపక్ష నేత రాహుల్ గాంధీ గారి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమక్షంలో ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో నిర్వహించిన భాగీదారీ న్యాయ సమ్మేళనంలో పలువురు కార్పొరేటర్లతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక అభ్యున్నతి ఆవశ్యకత ఉందన్నారు. బలమైన శక్తివంతమైన ఓబీసీ ఉద్యమంపై సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. బీసీ బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఓబీసీల అభివృద్ధి కోసం మాట్లాడే ప్రతి గళం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ మంత్రులు, బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ బీసీ ముఖ్య నేతలు, డీసీసీ అధ్యక్షులు, బీసీ సంఘాల ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగు రైతులకు ప్రభుత్వం రాయితీ

**–చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి కీర్తికృష్ణ**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 25) ః కూరగాయలు సాగు చేసే రైతులను ప్రోత్సహిస్తూ తెలం గాణ ప్రభుత్వం రాయితీలను అందిస్తుందని చేవెళ్ల డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి కీర్తికృష్ణ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లా డుతూ.... టమాట, వంకాయ, పచ్చిమిర్చి, క్యాబేజి, క్యాలీఫ్లవర్ పంట వేయాలనుకునే రైతులకు ప్రభుత్వం ఉద్యాన శాఖ నుంచి రాయితీతో కూడిన నారును అందిస్తుందన్నారు. కూర గాయలు సాగు చేయాలనుకునే రైతులు 40 నుంచి 50 రోజుల ముందే దరఖాస్తు చేసుకుంటే సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఈవో) జీడిమెట్ల నుంచి నారు అందించడం జరుగుతుందన్నారు. అలాగే పందిరీ సాగు, మల్చింగ్ సాగు చేసే రైతులకు సైతం ప్రభుత్వం రాయితీ అందిస్తుందన్నారు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8977714222 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 25) ః మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 142మున్సిపాలిటీలు, 2 గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్లు, 17 మున్సిపల్ కార్పోరేషన్‌లలో కలిపి దాదాపుగా 84వేల మంది కార్మికులు వివిధ క్యాటగిరిలో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం




హయత్ నగర్, మేజర్ న్యూస్: జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్, ఫతేపూర్ గ్రామాల్లో శుక్రవారం నాగోల్ సుప్రజా ఆస్పత్రి, ఇబ్రహీంపూర్ శివ సాయి స్టోన్ క్రషర్ సంయుక్త ఆధ్వర్యంలో అలీ యాక్షర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిసబిలిటీస్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్, సతీష్‌పూర్, ప్రత్యూషపూర్ గ్రామాలకు చెందిన సుమారు 200 మందికి పైగా స్థానికులు పాల్గొన్నారు. శివ సాయి క్రష్ యాజమాన్యం జెట్టా మహేశ్వర్, సుప్రజా హాస్పిటల్స్ ఎండి విజయ్ కుమార్, క్యాంప్ కోఆర్డినేటర్ కార్తికేయన్ సమక్షంలో క్యాంప్ నిర్వహించారు. స్థానిక నాయకులు హాజరైన శిబిరాన్ని ప్రారంభించారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ శ్రీరామ హిల్స్ కాలనీలో రూ. 10 లక్షలతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ ని శుక్రవారం జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రూ. 8 లక్షలతో త్వరలో నిర్మించనున్న పార్కు అభివృద్ధి పనుల్లో భాగంగా పవర్ బోర్, పార్కు స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం, కాలనీలో అభివృద్ధితోపాటు స్థానికుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు ఓపన్ జిమ్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువత, వృద్ధులు దీనిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, స్వామి గౌడ్, రాజశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిజెపి నాయకులు మునగల హరీష్ రెడ్డి, నాంపల్లి రాజేశ్వర్, రంగారెడ్డి, విష్ణు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానదేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ ,పరిశ్రమ, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు స్వామి వారిని దర్శించుకొని అనంతరం దేవాలయ సముదాయంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానదేంద్ర స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి , మిరియాల రాఘవ రావు, సుభాష్, సుప్రజ ప్రవీణ్, ఉరిటీ వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రపురి కాలనీపై వచ్చే ఆరోపణలకు స్వస్తి : చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని చిత్రపురి కాలనీ పై కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆరోపణలతో కూడిన వ్యాఖ్యలు మీడియాలో వినిపిస్తున్న వాక్యాలపై సందేహాలను నివృత్తి చేస్తూ,చిత్రపురి కాలనీ అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్ శుక్రవారం ఫిలింనగర్లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా చిత్రపరి కాలనీలో కొత్తగా నిర్మించబోతున్న సఫైర్ సూట్, రో హౌసెస్, డూప్లెక్స్ తదితర నిర్మాణాలకు సంబంధించి అలాగే టవర్స్ కి సంబంధించిన వాటిపై పలువురు సభ్యులు పాల్గొని అభిప్రాయాలను వెల్లడిస్తూ, "అందరికీ నమస్కారం. సాధారణంగా చిత్రపురి కాలనీలో ఆరు నెలలకు ఒకసారి సమావేశాలు ఆ సమావేశంలో అందరం ఒక కుటుంబ సభ్యులులాగా కూర్చుని మాట్లాడుకుని మాకు ఉన్న సమస్యల గురించి చర్చించుకుంటామన్నారు.కానీ ఈ మధ్యకాలంలో కొంతమంది,కావాలనే సమావేశంలో మాట్లాడకుండా చలో ఫిలిం ఛాంబర్,చలో గాంధీభవన్ అంటూ,ఇంటి బయటికి వస్తున్నరాని ఆరోపించారు. వారిలో అసలు చిత్రపురి కాలనీకి సంబంధం లేని వారు కూడా ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని తెలిపారు. కాలనీలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నట్లు,అలాగే కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపిస్తూ, నిరసనలు చేయడం ఎంతవరకు సమంజసం కాదన్నారు.ఈ కారణంగా కాలనీలో ఉండే ఎంతోమంది భయాందోళనలకు గురవుతున్నట్లూ వాక్యాన్చారు. ఇప్పటికే చిత్రపురి కాలనీ ఎన్నో సంవత్సరాలుగా ఆ సమస్యల నుండి ఎలా బయటపడాలి అని ఒక కుటుంబంలాగా అందరం కలిసి ముందుకు సాగడం జరుగుతుందని ఇలాంటి సమయంలో అవినీతి జరిగిందనీ మా దగ్గర ఆధారాలు ఉన్నాయని మాట్లాడేవారు వారి దగ్గర ఉన్న ఆధారాలు తీసుకుని వస్తే బహిరంగంగా మాట్లాడేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశాం కాని ఎవరు రాలేదాని అంతేకానీ ఈ సమావేశం వ్యక్తిగతమైనది కానే కాదని చిత్రపురి కాలనీలో 4,713 వేల కుటుంబాలు ఇప్పటికే నివాసం ఉంటున్నట్లు తెలిపారు. 700 నుండి 850 కోట్ల మధ్య ఉన్న చిత్రపురి కాలనీ పై సుమారు 3000 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు ఆరోపించే వారు చిత్రపురి కాలనీ స్థలం ఉచితంగా రాలేదనీ విషయాన్ని వెల్లడించారు.ఆరోపణలు చేసే వారితో బహిరంగంగా మాట్లాడేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మీడియా సమక్షంలో మాట్లాడేందుకు ఈ సమావేశానికి రావడం జరిగిందనీ కోర్టులో ఉన్న కొన్ని విషయాలపై నేను మాట్లాడలేను కాని మిగతా వాటిపై నేను మాట్లాడతాను " అంటూ మీడియా వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఫిలిం ఛాంబర్ ను ఒక పెద్దదిగా చూసుకొని ఏదైనా సమస్య వస్తే ఛాంబర్ ముందుకు తీసుకుని వచ్చే తరుణంలో శుక్రవారం జరిగిన సమావేశం చిత్రపురి కాలనీలో జాయిన్ కావాలంటే కచ్చితంగా సినీ కార్మికులయ్యే ఉండాలనీ ప్రస్తుతానికి సుమారు 60 శాతం మాత్రమే అలా ఉన్నారు.కొంతమంది అమ్ముకుని బయటకు వెళ్లిపోయారనీ తెలియజేస్తూ,2009లోనే పర్మిషన్లు తీసుకుని రో హౌసులు నిర్వహించడం జరిగిందనీ ఆ తర్వాత 2017లో కూడా మరికొన్ని పర్మిషన్లతో %+%o2గా మరి కొన్ని రో హౌసులు నిర్మించడం జరిగిందాని అవి అన్ని పెర్మిషన్ తోనే జరిగాయి కాని కొంతమంది కేసులు పెట్టిన కారణంగా ఆ కట్టడాలు ఆపడం జరిగిందన్నారు.ఇప్పటికీ ఉన్న రేట్లు అన్ని సమావేశంలో చర్చించుకుని ఫిక్స్ చేసినవే. అలాగే కాలనీ పై ఉన్న అప్పును దృష్టిలో పెట్టుకొని ఆ రేట్లు నిర్ణయించడం జరిగింది. సఫైర్ సూట్ నిర్మించేందుకు అన్ని పర్మిషన్లతోనే ముందుకు వెళ్తున్నాము. శ్రావణమాసంలో కొత్త నిర్మాణాలు.. మొదలుపెట్టనున్నాము. చుట్టుపక్కల ఉన్న ఎన్నో గేటెడ్ కమ్యూనిటీలకు తగ్గట్లు అన్ని రకాల ఎమినిటీస్ తో సఫైర్ సూట్ నిర్మించబోతున్నాము. ఈ కొత్త ప్రాజెక్టు పూర్తి కాకపోతే కాలనీ మనుగడకే సమస్య వచ్చే అవకాశం ఉంది. అందుకే పూర్తిగా పర్మిషన్లు తీసుకుని ముందుకు వెళ్తున్నాము. దానిని పూర్తి చేసి ఉన్న సమస్యలు అన్నిటిని సాల్వ్ చేసే దిశగా ముందుకు వెళ్తున్నాము. మొత్తం 51 అంతస్థుల భవనంలో సఫైర్ సూట్ ప్లాన్ చేస్తున్నాము. చిత్రపురి కాలనీలో నీటి సమస్య అనేదే లేదు. నిరంతరం మంజీరా నీటి సరఫరా ఉంటుంది. కాలనీలో చిత్ర పరిశ్రమకు సంబంధించి ఎవరికి కూడా అన్యాయం జరగకుండా అందరికీ సరైన మెంబర్షిప్ లు ఉంటే కచ్చితంగా వారికి ఫ్లాట్ వచ్చేందుకు మా కమిటీ పూర్తి సహకారం అందించి వారికి ఫ్లాట్ వచ్చేలా పనిచేస్తుంది. వారికి ఫ్లాట్లు ఇచ్చేందుకు కూడా రెడీ గానే ఉన్నాయి. వచ్చే సెప్టెంబర్ నెలలో జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందనీ ఆ సమావేశంలో ఆరోపణలు చేసేవారు వివరణ ఇవ్వాలనీ ఆ వివరణ ఆధారంగా చర్యలు ఉండబోతాయనీ ఇప్పటికీ చిత్రపురి కాలనీ పై ఉన్న సుమారు 170 కోట్ల రూపాయల అప్పును తెర్చాలంటే సఫైర్ సూట్ కేవలం 48 నెలలలో పూర్తిచేస్తే ఆ అప్పును తీర్చే అవకాశం ఉందనీ అంతేకానీ చత్రపతి కాలనీలోని సభ్యులపై ఆ అప్పుపడదనీ స్పష్టం చేశారు. 2023 తర్వాత ఎటువంటి రిజిస్ట్రేషన్లు చేయలేదనీ ఒకవేళ అలా చేసిన 336లో సినీ కార్మికులు కాని వారు ఎవరైనా ఉంటే వారిని తీసేయడానికి అనిల్ కుమార్ కమిటీ సపోర్ట్ చేస్తుందన్నారు. సినీ జర్నలిస్టులకు కూడా చిత్రపురిలో ఫ్లాట్లు ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికి కూడా సినీ జర్నలిస్టులకు, డిస్ట్రిబ్యూటర్లకు, ఎగ్జిబిటర్లకు అలాగే 24 క్రాఫ్ట్ లో తమ అసోసియేషన్ ద్వారా వస్తే ఫ్లాట్లు ఇవ్వడానికి సిద్ధంగానే ఉన్నామన్నారు.గతంలో లోన్స్ కట్టలేని పరిస్థితులలో ఆక్షన్ వేసే పరిస్థితి వచ్చిందనీ అటువంటి సమయంలో చదలవాడ శ్రీనివాస్ చిత్రపురి కాలనీకి అండగా నిలబడ్డారనీ తెలిపారు.ప్రభుత్వం వారు ఇప్పటికే వేసిన కమిటీ వారు ఎవరైనా సినీ కార్మికులకు న్యాయంగా ఫ్లాట్ వెళుతుంది అని చెప్తే కచ్చితంగా వారికి ఫ్లాట్ ఇస్తామనీ హామీ ఇచ్చారు.సభ్యులను తీయాలంటే రెండు ప్రక్రియలు మాత్రమే ఉంటాయి. ఒకటి సరైన సమయంలో డబ్బులు కట్టకపోవడం వల్ల తీసేస్తాము. లేదా సినీ కార్మికులు కాని వారిని తీసేస్తాము. ఈ రెండు కారణాలు కాకుండా సభ్యులను తీసేసే అవకాశం ఎవరికీ లేదనీ వివరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రఘు,రామకృష్ణ,లలిత,అలహరిలు పాల్గొన్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు సీఎస్ ఫండ్స్ యునైటెడ్ వే ఆఫ్ బృందం స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, స్టేషనరీ, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్ చేయూత



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ పరిధిలోని బురుగుపల్లి రామ్ మోహన్ అభ్యర్థన మేరకు ఒక ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ కంపెనీ అంగీకరించి, మండల ప్రాథమిక పాఠశాల ప్రభాకర్ రెడ్డి నగర్, ఫతేనగర్ డివిజన్, కూకట్‌పల్లి నియోజకవర్గం, మేడ్చల్ మల్కాజ్‌గిరి పార్లమెంటులో సీఎస్ ఆర్ ఫండ్స్ లో భాగంగా సేల్స్ ఫోర్స్ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బృందం శుక్రవారం సుమారు 80 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, స్టేషనరీ, లంచ్ బాక్స్, వాటర్ బాటిల్స్ తదితర కిట్లను పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో అడగంగానే గొప్ప మనసు చేసుకుని ముందుకు వచ్చి సహకరించిన ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ సేల్స్ ఫోర్స్ ప్రతినిదులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు మరియు శ్రీ బురుగుపల్లి రామ్మోహన్ రావు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ బృందానికి విద్యార్థినీ, విద్యార్థులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ సింహాచలం, ప్రభాకర్ రెడ్డీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ బాకీ మరియు కమిటీ సభ్యులు ఎన్.రాంరెడ్డి, విష్ణు మరియు బస్తీ వాసులు పాల్గొన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## బుర్హాన్ ఖాన్ చెరువును పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 25):వర్షాలు పడుతున్న సందర్భంగా జల్ పల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ కోరారు. అత్యవసరం ఉంటే తప్ప బయటికి వెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో శుక్రవారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో గల బుర్హాన్ ఖాన్ చెరువును పరిశీలించారు. ప్రస్తుతం చెరువులో ఉన్న వాటర్ లెవెల్, చెరువు సామర్థ్యాన్ని పరిశీలించారు. రాబోయే రోజులలో వర్షం కారణంగా చెరువు నిండిన, ఉస్మాన్ నగర్ ప్రాంతం ముంపునకు గురి కాకుండా తూమ్ నుంచి నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు.ముంపు ప్రాంతమైన ఉస్మాన్ నగర్, మల్లాపూర్ ప్రజలకు ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని ఆయన తెలిపారు. భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా బుర్హాన్ ఖాన్ చెరువు సమీపంలో ఉన్న ఉస్మాన్ నగర్ ప్రజలు వర్షాలతో ఎలాంటి ప్రమాదం పొంచి ఉన్న మున్సిపల్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మజర్ అలీ, మున్సిపల్ పర్యావరణ శాఖ అధికారి ఎం శ్రీనివాస్, సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజేపి సిద్ధం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూలై:25): శుక్రవారం నాడు స్థానిక ఆర్యసమాజం లో బి జే పి పార్టీ వర్క్ షాప్ నీర్వెంచడం జరిగిందని మండల బి జే పి పార్టీ అధ్యక్షుడు ఎది ర రాజు ఆధ్వర్యములో జరిగింది అని ఆయన అన్నారు. రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపకల్పన లో బాగంగా ఈ రోజు సమావేశం నిర్వహించారు అని ఆయన అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతి దులుగా రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రముఖులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. బీ జె పీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మన చౌదరి గూడెం మండల ము లోని అన్ని ఎం పి టి సి స్థానాలకు గాను, జెడ్ పి టి సి స్థానానికి కూడా పోటీచేసి విజయం సాధించా లని మచ్చ సుధాకర్ రావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో కంటే ఈ ఎలక్షన్స్ లో బి జే పి పార్టీ పై చాలా యవకులు, మహిళలు మొగ్గుచూపుతున్నారు అని ఆయన అన్నారు. ఇప్పటికైనా మన బి జే పి పార్టీ దండు కదిలి గ్రామాల్లోని ప్రతి గడపకు వెళ్లి ఓటర్లకు మోటివేషన్ చేయాలని ఆయన సూచించారు. నెళ్ళి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలం లో నీ ప్రతి బుతూను పటిష్టం చేయాలని ఆయన కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుడిగా పనిచేసి అన్ని ఎం పి టి సి స్థానాలను గెలుచు కోవడమే మన ఆశయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి జే పి పార్టీ ఇంచార్జులు కందురి మనోహర్ రెడ్డి, నెళ్లి శ్రీవర్ధనరెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రబారి గా అందే బాబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయ కుర్మయ్య, గొల్ల మల్లేశ్, అనీల్, ఇంద్రా నగర్ రవి, అయాగ్రమాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించేందుకు క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ముందంజ : ఫౌండేషన్ చైర్మన్ కందాల కుశాల్ రెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 25) :సామాజిక సేవలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మా వంతు గా కృషి చేస్తున్నామని క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ చైర్మన్ కందాల కుశాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువగల 35 డూయల్ డెస్క్ లను అందజేశారు.ఈ సందర్భంగా కుశాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు క్యూబ్ ఫోర్ ఫౌండేషన్ ముందుంటుందని అన్నారు.గతంలో కోహెడ ప్రభుత్వ పాఠశాలలకు ఐదు లక్షల రూపాయలతో కిచెన్ షెడ్డు ను నిర్మించడం జరిగిందన్నారు.పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతి భాయి, ఉపాధ్యాయులు దన్నే రాజు, లక్ష్మణ్, అమర్ సింగ్, గోపాల్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి



### మండల విద్యాధికారి రాందాస్

మంచాల, మేజర్ న్యూస్ (జులై 25) : అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో రోజూ లైబ్రరీ పీరియడ్‌లను కేటాయించి విద్యార్థులు దారళంగా చదివే విధంగా వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి రాందాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్కూల్ కాంప్లెక్స్ మొదటి సమావేశం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు)లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు విధిగా గ్రంథాలయ పుస్తకాలు చదివించడానికి ప్రత్యేక పీరియడ్ కేటాయించాలన్నారు. పుస్తక పఠనం అనంతరం మూల్యాంకన జరిగే విధంగా చూడాలన్నారు. అన్ని పాఠశాలలో ఎఫ్ఎల్ఎల్ బేస్ లైన్ టెస్ట్ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ నారాయణ రెడ్డి, ఆర్పీలు పద్మ రాణి, నాగరాజు, శ్రీకాంత్, రాజు, శివకుమార్, సీఆర్పీలు జగదీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.